ఆయన ఓకే అంటేనే..

- జోనల్ కమిషనర్ సంతృప్తి చెందితేనే బిల్లు పాస్
- పని చిన్నదా? పెద్దదా కాదు.. జడ్సీ పరిశీలన తప్పని సరి.!
- హడలెత్తిపోతున్న ఇంజనీరింగ్ విభాగం అధికారులు
- కూకట్‌పల్లి జోన్‌లో అపూర్వ్ చౌహాన్ పర్యటనలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : అధికారులతో కుమ్మక్కై.. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తామంటే ఇక చెల్లదు. పని చిన్నదా ? పెద్దదా కాదు.. జడ్సీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే వరకు ఆగాల్సిందే. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ జడ్సీ అపూర్వ్ చౌహాన్ ఎప్పుడు ఏ సర్కిల్‌లో పర్యటిస్తారో కొద్ది నిమిషాల వరకు తెలియకుండా జాగ్రత్త పడుతున్నారట. ముందే తన వద్దకు చేరిన ఫైళ్లను చేతిలో పెట్టుకొని జోనల్ ఎస్‌ఈ చిన్నారెడ్డితో కలిసి ఇంజనీరింగ్ పనుల్లో ఎక్కడ పరిశీలించాలో అక్కడకు వెళ్దామని చెబుతుండటంతో జోన్ పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్ల అధికారులు హైరానా పడుతున్నారు.

ఇక ఆటలు సాగవ్..

కూకట్‌పల్లి జోన్ పరిధిలో ఏడాది కాలంగా చేపట్టిన పనులకు కోట్లాది రూపాయలకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చేందుకు ఆయా సర్కిళ్ల పరిధిలోని ఏఈ, డీఈఈ, ఈఈ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి సంతకాలు చేస్తే సరిపోయేది. కానీ ఇప్పుడు రూ.5లక్షల పని అయినా రూ.50లక్షలు అయినా లేదా కోట్ల రూపాయలకు సంబంధించిన వర్క్ ఏదైనా సరే జడ్సీ సంతకం పెట్టకుండా ఆపారంటే మాత్రం ఆ సర్కిల్ ఉన్నతాధికారులతో పాటు జీహెచ్ఎంసీ వార్డు బాధ్యులైన ఏఈ ఏఈఈ, డీఈ/డీఈఈలకు కంటిమీద కునుకులేకుండా పోతుందన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి గ్రేటర్ అంతా ఆదేశాలు ఇచ్చినా కూకట్‌పల్లిలో మాత్రం ఐఏఎస్ ఆఫీసర్ ఉండడంతో అమల్లోకి తేవడంతో ఇక్కడి అధికారులకు మింగుడు పడటం లేదని చెప్పవచ్చు. కూకట్‌పల్లిలో మొత్తం ఐదు సర్కిళ్ల పరిధిలో 22 జీహెచ్ఎంసీ డివిజన్లు ఉన్నాయి. కొన్నేళ్లుగా పనిచేస్తున్న అధికారులతో పాటు కొత్తగా వచ్చిన ఏఈఈలు కూడా జడ్సీ పర్యటనలతో హడలెత్తే పరిస్థితి నెలకొందని చెప్పుకుంటున్నారు. పనులను దగ్గర ఉండి చేశారా ? లేదా అని పరిశీలించాల్సిన వర్క్‌ఇన్‌స్పెక్టర్ల పరిస్థితి ఏంటా ? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు.

రెండు రోజులుగా జడ్సీ విజిట్

ఈనెల 11వ తేదీన మూసాపేట్ సర్కిల్ పరిధిలోని బాలాజీనగర్, కేపీహెచ్‌బీ డివిజన్ల పరిధిలోని నాలా రిటైర్నింగ్ వాల్, దోబీఘాట్ పనులను పరిశీలించిన జడ్సీ వాటి బిల్లులకు ఆమోదం తెలిపేందుకు నిరాసక్తత చూపారట. పనులన్నీ పూర్తయిన తర్వాత మరొకసారి రివైజ్ చేసి తన వద్దకు తీసుకురావాలని ఆదేశించడంతో కంగుతిన్నారట.



బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని నాలాపై రిటైర్నింగ్ వాల్ పనులను పరిశీలిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

రెండు వర్క్‌లు కూడా రూ.65లక్షలకు లోపే. కానీ తొలిరోజే రెండు పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఈనెల 12న అల్వాల్ సర్కిల్‌లో రూ.6లక్షలు, రూ.15లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను జడ్సీ పరిశీలించడంతో ఇదేంటి ? ఇంత చిన్న పనులు కూడా జడ్సీ చూస్తారా ? ఇలాగైతే ఎలా ? అని అధికారులు అనుకుంటున్నా జడ్సీ మాత్రం జీహెచ్ఎంసీ కమిషనర్ ఉత్తర్వులను ఏమాత్రం పక్కన పెట్టకుండా తనదైన శైలిలో పనిచేస్తున్నారని జోనల్ కార్యాలయంలోని అధికారులు చెబుతున్నారు. మూసాపేట పక్కనే కూకట్‌పల్లి సర్కిల్ ఉన్నా.. కాదని అల్వాల్ రావడం ఏంటి ? తదుపరి సర్కిల్ ఏది అనే చర్చ జోరుగా సాగుతోంది.

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకే..



గతనెల మూడో వారంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అభివృద్ధి పనుల విషయంలో ఈఈలు ఇచ్చిన వాటిపై సంతకాలు కాకుండా నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జోనల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. సెలవులో ఉన్న జడ్సీ ఈనెల 4వ తేదీ నుంచి చేసిన పనులపై రివ్యూ చేయడమే కాదు.. రెండు రోజులుగా మూసాపేట్, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో వరుస పర్యటనలు చేస్తున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, పనులు పూర్తయ్యాయా ? పెండింగ్‌లో ఉన్నాయా ? అనే దానిపై క్షేత్రస్థాయిలో ఏఈ, డీఈలు, ఈఈలు, ఎస్‌ఈతో కలిసి అడిగి తెలుసుకున్న తర్వాతనే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

- పొద్దుటూరి చిన్నారెడ్డి, ఎస్ఈ, కూకట్‌పల్లి



బాలానగర్ మీసేవా సెంటర్ వద్ద రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన దరఖాస్తుదారులు

మీసేవా సెంటర్ల వద్ద రేషన్ కార్డుల కోసం పెరిగిన రద్దీ

బాలానగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మూడోరోజు బుధవారం దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలో బాలానగర్ మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరారు. ఓవైపు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చినవారి అనుమానాలను నివృత్తి చేస్తూనే వారి పేర్లను మీసేవా సిబ్బంది పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. బుధవారం 55 మంది రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఈసేవ మేనేజర్ కవిత తెలిపారు.



డ్యూటీమేనేజర్ మహేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ, థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

ఇబ్బందులకు గురి చేస్తే సహించబోం

బాలానగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పీవీఆర్ ఐనాక్స్, సినిమా మల్టీ ఫ్లెక్స్‌ల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయక కార్యదర్శి రాజశేఖర్ ఐనాక్స్ అధికారులను డిమాండ్ చేశారు. ఐనాక్స్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, కార్మికులపై పనిభారం పెంచి ఒత్తిడికి గురిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. న్యాయబద్ధంగా పని చేయించుకోవాలని లేదంటే కార్మికుల పక్షాన పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం పీవీఆర్ ఐనాక్స్ డ్యూటీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శంకర్, మల్లేష్, తెలంగాణ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మారన్న, కార్యదర్శి అరుణ్ శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, అశోక్, నర్సింహ రాజు, చలం, నాగరాజు, భరత్, శశిధర్‌రెడ్డి, మురళి, మల్లేష్ పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం నేతల గృహనిర్బంధం, విడుదల



అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో మున్నూరు కాపు నేతలు పిల్లి తిరుపతి, వెంకటేశ్‌లతో అధికారి

అల్లాపూర్, ఫిబ్రవరి, 12 (ఆంధ్రజ్యోతి): కులగణనలో తమ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖుల ఇళ్లతో పాటు, అసెంబ్లీ, కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించాలని ఆ సామాజిక వర్గపు రాష్ట్రస్థాయి నేతల పిలుపు మేరకు తాము ఎక్కడ ఉద్యమిస్తామేమోనని ముందస్తు అరెస్టు చేసినట్లు మున్నూరు కాపు అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేశ్ పటేల్ తెలిపారు. అల్లాపూర్ పోలీసులు తననూ, మున్నూరు కాపు అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు పిల్లి తిరుపతి పటేల్‌ను బుధవారం తెల్లారుజామున గృహ నిర్బంధం చేశారని, అనంతరం వారిని అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వెంకటేశ్ తెలిపారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.కొండ దేవయ్య పటేల్ అధికారులతో మాట్లాడి. అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి పరామర్శించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బాసెట్టి నర్సింగ్ రావు కూడా వారిని కలిశారు. అనంతరం పోలీసులు ఇద్దరినీ స్వీయ పూచీకత్తుపై విడుదల చేశారని వెంకటేశ్ తెలిపారు.



పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న జేవీ రామ్మోహన్ తదితరులు

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కేపీహెచ్‌బీలో బుధవారం జెండా ఎగురవేశారు. సైబర్‌సిటీ సర్కిల్ రీజినల్ అధ్యక్షులు జేవీ రామ్మోహన్ మాట్లాడుతూ సమస్య ఏదైనా సరే యూనియన్ ద్వారా పరిష్కరించుకుందామని తెలిపారు. పదవీ విరమణ పొందిన యూనియన్ ఉద్యోగులను సత్కరించారు. అనంతరం పేదలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఉద్యోగులంతా ఐకమత్యంగా ఉంటూ న్యాయపరమైన డిమాండ్లను సాధించుకుందామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు లింగస్వామి, బి.రవి, రవికిరణ్, గుర్రం వెంకట్‌రెడ్డి, కవిత బాయి, అశోక్‌రెడ్డి, ఎ. శ్రీకాంత్, శ్రీనివాసరాజు తదితరులు ఉన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు



ఫిరోజ్‌గూడ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి బాలానగర్ టీ జంక్షన్ వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు

బాలానగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రధాన రహదారిపై ఫుట్‌పాత్‌లు ఆక్రమించి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గిస్తున్న వ్యాపార సముదాయాలను బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా బాలానగర్ ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఇసుక, కంకర వ్యాపారం, టిఫిన్ సెంటర్లు, ఇతర సామాగ్రిని ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్న పదికి పైగా వ్యాపార సముదాయాలను తొలగించామని తెలిపారు. మరోసారి ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణకు, ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా సీఐ ప్రజలను కోరారు. ఈ కూల్చివేతల్లో మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి మహేష్, ట్రాఫిక్ ఏఎస్ఐ హరినాథ్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగ్గురూ కలిసి పనిచేస్తేనే చక్కటి ఫలితాలు

- విద్యారంగ అభివృద్ధిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లే కీలకం
- క్యు ఐ టుడే కార్యక్రమంలో విద్యావేత్తలు



గచ్చిబౌలిలోని ఒకహోటల్‌లో క్యుఐ సంస్థ నిర్వహించిన సదస్సులో విద్యావేత్తలు

హైదరాబాద్ సిటీ , ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మనం ఇప్పుడు కస్టమైజ్ ప్రపంచంలో బతుకుతున్నాం. మన మొబైల్స్ మాత్రమే కాదు ఆలోచనలు కూడా కస్టమైజ్ అవుతున్న వేళ, విద్య మాత్రం ఎందుకు కాకూడదు అని విద్యావేత్తలు ప్రశ్నించారు. విద్యా రంగపు భవిష్యత్తుపై దృష్టిసారిస్తూ క్యు ఐ టుడే పేరిట సదస్సును గచ్చిబౌలిలోని ఒకహోటల్‌లో క్యుఐ సంస్థ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్, ఎస్‌వీకేఎం స్కూల్, కెనరీ ది స్కూల్, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్, రేడియంట్ తపోవన్ స్కూల్, పియర్సన్ స్కూల్, కొంపల్లి, గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సహా 50కి పైగా పాఠశాలల నుంచి డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 'వ్యక్తిగతీకరించిన అభ్యాసం యొక్క భవిష్యత్తు: సాంకేతికత, తరగతి గదులను ఎలా మారుస్తోంది' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చలో ఎస్‌వీకేఎం స్కూల్ నుంచి సీనియర్ ప్రిన్సిపాల్ ఎబినేజర్, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్, డైరెక్టర్, డాక్టర్ స్నేహ నల్ల, విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్, సీనియర్ ప్రిన్సిపాల్, అరుణకుమారి, కెనరీ ది స్కూల్, ప్రిన్సిపాల్, డాక్టర్ ఇమ్మడి నవీన్ కుమార్, శివగంగ గ్రూప్ డైరెక్టర్, తోట నివేదిత యాదవ్ పాల్గొన్నారు. వ్యక్తిగత అభ్యాసం ఆవశ్యకత గురించి ఎబినేజర్ మాట్లాడుతూ, మన ఆలోచనలు కూడాకస్టమైజ్ అవుతున్న వేళ, విద్య ఎందుకు కాకూడదు అని ప్రశ్నించారు. ఇప్పుడు దీనిని అలా కార్ట్ అభ్యాసంగా చెబుతున్నామంటూ, దీనినే ఎంవైఓఎస్ (మేక్ యువర్ ఓన్ సబ్ వే మోడల్) గా కూడా చెబుతున్నామన్నారు. అభ్యాసం అనేది కాగ్నిషన్, రిసిప్షన్, రిటెన్షన్ చుట్టూ తిరుగుతుందన్నారు. ఇప్పుడు అడాప్టివ్ లెర్నింగ్ పట్ల మక్కువ పెరుగుతుందని వెల్లడించారు. ఆ తర్వాత స్నేహ మాట్లాడుతూ, సాంకేతికత మాత్రమే కాకుండా, విద్యార్థులు పోటీ పరీక్షలలో ఎంత మేరకు పోటీ పడగలరనే దానిని విశ్లేషించటం కూడా ముఖ్యమేనన్నారు. పాఠశాల విద్యలో ఇప్పుడు సాంకేతికత అవసరం చాలా ఎక్కువగా ఉందని అరుణ చెబుతూ పిల్లల్ని లీనం చేయటంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందన్నారు. నివేదిత మాట్లాడుతూ, తాము తమ పాఠశాలలో గోల్డెన్ ట్రయాంగిల్‌ను అనుసరిస్తున్నామన్నారు. దీనిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు కీలకంగా ఉంటారన్నారు. ఇప్పుడు ఐదు నెలల పిల్లలకు కూడా ఫోన్ గురించి తెలుసు. వాళ్లు చాలా అడ్వాన్స్‌గా వుంటున్నారు. టీచర్లు కూడా ఆ స్థాయిలో సాంకేతికత గురించి అవగాహన కల్పించుకోవాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు ముగ్గురూ కలిసి పనిచేస్తేనే చక్కటి ఫలితాలను చూడగలమన్నారు. క్యు ఐ గురించి సంస్థ హెడ్ ఆఫ్ ప్రొడక్ట్ అండ్ బిజినెస్ ఆపరేషన్స్ అనురాగ్ చంద్ర మాట్లాడారు. థామ్సన్ డిజిటల్ క్యుఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ వినయ్ సింగ్ మాట్లాడుతూ, తమ పరిజ్ఞానం పంచుకోవడం, సహకారాన్ని పెంపొందించుకోవడానికి క్యుఐ ఒక అద్భుత వేదికగా నిలిచిందన్నారు.

ఏఐ కన్నా ఐఐనే మిన్న

- మనూ వైస్-చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్



జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో మనూ వీసీ ఐనుల్ హసన్, జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి, హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్, సదస్సు సమన్వయకర్తలు, తదితరులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధస్సు (ఏఐ) కన్నా వ్యక్తిగత మేధస్సు (ఐఐ)నే శక్తివంతమైనదని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) వైస్ ఛాన్సలర్ సయ్యద్ ఐనుల్ హసన్ అన్నారు. 'ఎన్‌ఈపీ 2020 తర్వాత ఎడ్యుకేషన్ టెక్నాలజీలో ట్రెండ్స్ అండ్ ఇన్‌సైట్స్' అంశంపై హెచ్‌సీయూలో నిర్వహించిన జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హసన్ మాట్లాడుతూ.. అయితే, అందుబాటులో ఉన్న కృత్రిమ మేధస్సు (ఏఐ)ను సాధికార పద్ధతిలో బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని యువతకు సూచించారు. నైతిక విలువల ఆధారిత విద్యతోనే భారతీయ విద్యావ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యావేత్తలు బోధనా పద్ధతులను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యూఢిల్లీలోని ఇనిస్టిట్యూట్ ఫర్ ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్‌మెంట్ స్టడీస్ ఆచార్యుడు సుధాకర్ మాట్లాడుతూ.. మానవ ఆలోచనలను శక్తివంతం చేయడంలో సాంకేతికత ప్రాముఖ్యత ఎనలేనిదన్నారు. బోధన, అభ్యాస పద్ధతుల్లో అధ్యాపకులు సాంకేతిక ఉపకరణాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ విభాగాధిపతి మధుసూదన్, సదస్సు కో ఆర్డినేటర్ రావుల కృష్ణయ్య, ఎంఎంటీటీసీ డైరెక్టర్ ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

హరిహరా క్షేత్రంలో శివ మహా పడిపూజ

ఫతేనగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ హరిహరా క్షేత్రంలో బుధవారం శివ మహా పడిపూజ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో భక్తుడు కోహిర్ నర్సింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో హరిహరా కళాక్షేత్రం పాలకమండలి చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి, పాలకమండలి సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరిపై సర్వేశ్వరుడి కటాక్షం ఉండాలని, కోహిర్ నర్సింహ్మ మహా పడిపూజ నిర్వహించడం శుభసూచకమన్నారు. ఈ పూజల్లో వెంకటేశ్ యాదవ్, జగదీష్, నంజీవరెడ్డి, రమేష్, వికేరావు, నాగరాజు, వేణు, రమేష్, సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



హరిహరా క్షేత్రంలో శివ మహాపడిపూజలో పాల్గొన్న నాగిరెడ్డితో కోహిర్ నర్సింహ భక్తులు

ప్రేక్షకులను నవ్వించేందుకే అలా మాట్లాడా

- ఎవరినీ ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు
- సోషల్ మీడియా వేధింపులపై నటుడు పృథ్వీరాజ్ ఆగ్రహం
- సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు

హిమాయత్ నగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో తనను, తన కుటుంబ సభ్యులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సినీ నటుడు పృథ్వీరాజ్ బుధవారం సైబర్ క్రైం కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఓ నటుడిగా సినిమా ఫంక్షన్ వేదికపై చేసిన వ్యాఖ్యలతో తనను వైసీపీ సోషల్ మీడియా టార్గెట్ చేసిందన్నారు. ప్రేక్షకులను నవ్వించడానికే అలా మాట్లాడాను తప్ప ఎవరినీ ఉద్దేశించి ఆ వాఖ్యలు చేయలేదన్నారు. వైసీపీకి చెందిన అనిల్ సోషల్ మీడియాలో తనపై అసభ్యకరంగా పోస్ట్‌లు పెట్టి వేధించడమే కాకుండా ఇతరులతో కూడా అసభ్యకరమైన పోస్టింగులు పెట్టిస్తున్నాడని, ఫోన్‌లో తిట్టిస్తున్నాడని పృథ్వీరాజ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో తన ఫోన్ నంబర్ పెట్టి వేధింపులకు గురిచేశారని, రోజుకు 1800 కాల్స్ వరకు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేధింపులు తాళలేక తాను ఆస్పత్రి పాలయ్యానని, ఇక ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. లైలా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చినవారిని నవ్వించడానికి సినిమా డైలాగ్ చెప్పానని, అది తప్పు అన్నట్లుగా తనను, తన కుటుంబ సభ్యులను టార్గెట్ చేసి నీచమైన పదజాలంతో సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారంపై త్వరలో ఏపీ హోంమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తానన్నారు. తనను వేధించిన వారిపై రూ.కోటి పరువు నష్టం దావా వేస్తానని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల పృథ్వీరాజ్ లైలా సినిమా ఈవెంట్‌లో మాట్లాడుతూ కొన్ని వ్యాఖ్యలు చేశారు. అయితే తమ పార్టీ గురించి, అధినేత జగన్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశాడంటూ వైసీపీ అభిమానులు పృథ్వీని వేధింపులకు గురిచేస్తున్నారు. నిజానికి పృథ్వీ నివాసం గచ్చిబౌలి, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉంది. అక్కడే ఫిర్యాదు చేయాలని మొదట నగర సైబర్ క్రైం అధికారులు ఆయనకి సూచించారు. అయితే తన ఆరోగ్యం ఇంకా కుదుటపడలేదని, ఫిర్యాదు ఇక్కడే తీసుకోవాలని కోరడంతో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌లో భాగంగా గురువారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 వరకు సర్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్, జెవెన్ హైట్స్, కేపీహెచ్‌బీ ఏజీపేజ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అల్లాపూర్‌లో

అల్లాపూర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఉండనుందని ఆ శాఖ ఏఈ రాకేష్ గౌడ్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల కారణంగా స్తంభాల షిఫ్టింగ్ దృష్ట్యా 11 కేవీ హ్యుండాయ్-2 ఫీడర్ ఎమనేటింగ్ ఫ్రం 33/11 కేవీ ఎన్.ఐ.ఎ. ఎస్.ఎస్ పరిధిలోని మెరిడియన్ స్కూల్ పరిసరాలు, ఎస్-కన్వెన్షన్ లేన్, నియర్ బుట్ట కన్వెన్షన్ రోడ్ నుంచి ఎన్.ఐ.ఎ. వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు కరెంట్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.



కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

పాఠశాల విద్యార్థులకు కిట్స్ పంపిణీ

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్షత్రియ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావుతో కలిసి విద్యార్థులకు జామెట్రీబాక్స్ పెన్నులు, పరీక్షల ప్యాడ్‌లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పదిపరీక్షలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థికి లక్షరూపాయల నజరానాతో పాటు ట్యాబ్‌లు కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎసీ ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు శ్యామలరాజు, సుధీర్, రాము, కృష్ణంరాజు, సంతోష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



మమత (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : స్కూటీని వెనకాల నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో యువతి మృతిచెందిన ఘటన కూకట్‌పల్లిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మూసాపేట్ జనతానగర్‌లో నివాసం ఉండే మమత (17) ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసేది. తన స్నేహితుడు నరేష్‌తో కలిసి స్కూటీపై ఈనెల 11న కూకట్‌పల్లి వైపు వెళ్తున్నారు. ఇదే క్రమంలో రాత్రి 11.20 గంటల సమయంలో మూసాపేట్ మెట్రోస్టేషన్ సమీపంలో ఓ గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. నరేష్‌కు స్వల్ప గాయాలు కాగా మమత తీవ్ర గాయాలపాలైంది. ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. వాహనాన్ని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మృతురాలి తల్లి ఎస్. కుమారి ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భవనం సీజ్



మోతీనగర్‌లో భవనాన్ని సీజ్‌చేసిన మూసాపేట టౌన్‌ప్లానింగ్ అధికారులు

కూకట్‌పల్లి/మూసాపేట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఇంటినిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా కట్టడంతో మూసాపేట జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు భవనాన్ని సీజ్ చేశారు. మూసాపేట డివిజన్ మోతీనగర్‌లో ప్రధానరోడ్డులో నిర్మిస్తున్న భవనం నిబంధనలకు విరుద్ధంగా కట్టడంతో మూసాపేట జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారిచేశారు. భవన యజమాని నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మూసాపేట డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్మాణంలో ఉన్న భవనాన్ని బుధవారం టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు.

బుక్‌చేసిన అరగంటలోపే
ట్యాంకర్ ఇంటికి


వాటర్ ట్యాంకర్

- సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నీటి సరఫరాకు ఏర్పాట్లు
- వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం

గచ్చిబౌలి, ఫిబ్రవరి12 (ఆంధ్రజ్యోతి): రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జలమండలి అధికారులు ముందస్తు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. అందులో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలకు ప్రత్యేకంగా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతుండటంతో క్రమంగా భూగర్భ జలాలు అడుగంటుకు పోతున్నాయి. తాగునీరు, వాడుక నీటిపై ప్రభావం చూపుతుంది. దీంతో అధికారులు ముందస్తుగానే ఏ ప్రాంతాల్లో నీటి వాడకం ఎక్కువ ఉంది.. ట్యాంకర్లు ఎక్కువగా ఏ ప్రాంతానికి వెళ్తున్నాయని గుర్తిస్తున్నారు. ముఖ్యంగా మాదాపూర్, అయ్యప్పసొసైటీ, కావూరిహిల్స్, జర్నలిస్టు కాలనీ, గచ్చిబౌలి, కొండాపూర్, తదితర ప్రాంతాలు ఇప్పుడు ప్రస్తుతం ఎక్కువ ట్యాంకర్లు బుక్ అవుతున్నట్లు అధికారులు గుర్తించారు. తాగునీటి కోసం ఇటీవలే రిజర్వాయర్ల పరిధిలోనే క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ప్రత్యేకంగా ట్యాంకర్లు నడిపేందుకు అవసరమయితే ట్యాంకర్ల డ్రైవర్లను మూడు షిఫ్టులలో నడపాలని ట్యాంకర్ల యజమానులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. కొత్తగా ట్యాంకర్లు జలమండలిలో పెట్టాలనుకునే వారి కోసం రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం మియాపూర్ డివిజన్ పరిధిలో సుమారు 200 ట్యాంకర్లు తాగునీటిని సరఫరా చేస్తున్నాయి. ఇటీవలే మరో 20 ట్యాంకర్లను కొత్తగా రిజిస్ట్రేషన్ చేశారు. వాటిని కూడా మరిన్ని కొత్త ట్యాంకర్లు తీసుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా 24గంటల పాటు ట్యాంకర్లు నడిచే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

దళారులను ఆశ్రయించవద్దు..

బుక్‌చేసిన అరగంటలోనే ట్యాంకర్ ఇంటికి చేరుకుంటుంది. దళారులను ఆశ్రయించవద్దు. జలమండలి ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా కొన్ని ప్రత్యేక చర్యలు చేపడుతారు. ట్యాంకర్ వస్తుందోరాదోనని సందేహం వద్దు. ఈ విషయంలో అధికారులు కూడా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే నేరుగా తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. రాబోయే వేసవిలో నీటిఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. - బ్రిజేష్, జలమండలి జీఎం, మియాపూర్

ఆయా ప్రాంతాల్లో ఉన్న రిజర్వాయర్లతో పాటు ప్రస్తుతం మియాపూర్ పరిధిలో 8 ఫిల్లింగ్ స్టేషన్లు, 18ఫిల్లింగ్ పాయింట్లు పనిచేస్తుండగా మరో రెండుస్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రజలు ట్యాంకర్ల కోసం ఎదురు చూడకుండా బుక్ చేసిన అర గంట, గంట వ్యవధిలోనే నీటి సరఫరా జరిగేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. జలమండలి అధికారులు రాబోయే వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించేందుకు అన్ని చర్యలకు సన్నద్ధం అవుతున్నారు. ట్యాంకర్ల బుకింగ్ విషయంలో దళారులను నమ్మవద్దని, గతంలో ఉన్న పరిస్థితి ప్రస్తుతం లేదని , బుక్‌చేసిన అరగంటలోనే నీటి సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.


ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి సమస్యలు వివరిస్తున్న శ్రీరాంనగర్ ఏ-బ్లాక్ కాలనీ వాసులు

ఏ-బ్లాక్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

హైదర్‌నగర్, ఫిబ్రవరి12(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ శ్రీరాంనగర్ ఏ-బ్లాక్ కాలనీ వాసులు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై బుధవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడిగాంధీని వివేకానందనగర్‌లోని కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు కాలనీ వాసులు తెలిపారు. త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలిస్తామని, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్‌పాష, కాలనీ అధ్యక్షుడు శివకుమార్, విజయ్‌కుమార్, వెంకటరమణ, రాజ్‌కుమార్, నారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను యథాస్థితిగా అమలు చేయాలి

- సీఎంకు బహిరంగ లేఖ రాసిన ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను యథాస్థితిగా అమలు చేయాలని, ఎలాంటి మార్పులు చేయవద్దని వర్గీకరణపై ధర్మ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్ సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖరాశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ అధ్యయనం చేసి ఇచ్చిన రిపోర్టు ప్రకారం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ ఈ విధంగా జరగాలని ప్రభుత్వానికి నివేదించింది. దీనిని సంపూర్ణంగా సమర్థిస్తున్నట్లు బుధవారం విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఈ రిపోర్టు ప్రకారం దీన్ని అమలు చేయాలని, శాస్త్రీయంగా, న్యాయంగా, రాజ్యాంగ స్ఫూర్తిగా మానవీయ కోణంలో ఉందని భావిస్తున్నామన్నారు. కొన్ని రాజకీయ కారణాలతో దీన్ని మళ్లీ మార్చడం, ఆ గ్రూప్‌లో ఉన్న వారిని ఈ గ్రూప్‌లో, ఈ గ్రూప్‌లో ఉన్న వారిని ఆ గ్రూప్‌లో మార్చడం, శాతాలు మార్చడాలు ఇవన్నీ మొదలు పెడితే మళ్లీ సమస్య పునరావృతమై మరింత జటిలమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఒక వేళ దీనిని మార్చే ప్రయత్నం చేస్తే ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు.

మియాపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించండి

మియాపూర్, ఫిబ్రవరి12(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్‌లో పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మేయర్ గద్వాల విజయలక్ష్మిని ఆమె నివాసంలో బుధవారం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని, డివిజన్‌లో కాలనీలు విస్తరిస్తున్నందున్న డ్రైనేజీ, తాగునీటి వసతి, వీధి దీపాల ఏర్పాటు, సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణపరంగా సహకరించాలని కోరారు.


మేయర్ గద్వాల విజయలక్ష్మితో కార్పొరేటర్ శ్రీకాంత్

త్వరలో చాకలివానికుంట చెరువు సుందరీకరణ

గచ్చిబౌలి, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లోని చాకలివానికుంట సుందరీకరణ పనులు త్వరలో చేపట్టనున్నారు. అందులో భాగంగా స్థానిక మహిళలు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాయడంతో అధికార యంత్రాంగం కదిలిన విషయం తెలిసిందే. బుధవారం జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ ఇంజనీరింగ్ అధికారి ఈఈ కవిత తన సిబ్బందితో చెరువును పరిశీలించారు. కుంట రెండువైపులా విద్యుత్ స్తంభాల ఏర్పాటు, సుందరీకరణలో భాగంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభమౌతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు రామస్వామియాదవ్, సుబ్బారావు, వెంకట్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మియాపూర్‌లో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు

అక్రమ పార్కింగ్‌లపై కొరడా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మియాపూర్, ఫిబ్రవరి12 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లపై అక్రమ పార్కింగ్‌లతో ట్రాఫిక్‌జాం అనే శీర్షికతో కొన్ని రోజుల క్రితం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం మియాపూర్‌లోని చందానగర్ గంగారం నుండి, మియాపూర్ మెట్రోస్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో కొరడా ఝులిపించారు. మియాపూర్ సంత నుంచి మెట్రోస్టేషన్ వరకు ఫుట్‌పాత్‌పై ఉన్న ఫర్నిచర్ షాపుల యజమానులు కొంత సమయం అడగడంతో వారికి సమయం ఇచ్చి, చిరు వ్యాపార దుకాణాలను తొలగించారు. మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలో అక్రమదందాగా మారిన ట్రాఫిక్‌కు అడ్డుగా ఉన్న షెడ్లు, చిరు వ్యాపారాల డబ్బాలను జేసీబీ సాయంతో తొలగించారు. కొన్ని చోట్ల చిరు వ్యాపారులు అడ్డుకున్నా, అధికారులు వారికి నచ్చజెప్పి తొలగించారు. మరో మూడురోజుల పాటు ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తామని డీసీ మోహన్‌రెడ్డి తెలిపారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్..

రాయదుర్గం,ఫిబ్రవరి12 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్‌లో బుధవారం హైదరాబాద్ సెక్యూరిటీ సర్వీస్‌వింగ్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండర్ సంతాన కృష్ణన్, తెలంగాణ పోలీస్ అకాడమి ఎస్పీ టి.భూపాల్ ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భరత్ డైనమిక్స్ లిమిటెడ్, సీఆర్పీఎఫ్, తెలంగాణ పోలీస్ అకాడమి, ఉమెన్స్ సేఫ్టీవింగ్ వంటి దళాల నుండి సుమారు 800మంది పాల్గొన్నారు. సవాళ్లను పరిష్కరించడానికి మనమనస్సులో బలంగా ఉన్నప్పుడు మాత్రమే మనం దేశానికి మంచి మద్దతుదారులుగా మారవచ్చని వారు అభిప్రాయపడ్డారు.


కార్యక్రమంలో పోలీస్, సీఆర్పీఎఫ్, ఉమెన్స్ సేఫ్టీవింగ్

ముగ్గురూ కలిసి పనిచేస్తేనే చక్కటి ఫలితాలు


గచ్చిబౌలిలోని ఒకహోటల్‌లో క్యుఐ సంస్థ నిర్వహించిన సదస్సులో విద్యావేత్తలు

- విద్యారంగ అభివృద్ధిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లే కీలకం
- క్యు ఐ టుడే కార్యక్రమంలో విద్యావేత్తలు

హైదరాబాద్ సిటీ , ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మనం ఇప్పుడు కస్టమైజ్డ్ ప్రపంచంలో బతుకుతున్నాం. మన మొబైల్స్ మాత్రమే కాదు ఆలోచనలు కూడా కస్టమైజ్డ్ అవుతున్న వేళ, విద్య మాత్రం ఎందుకు కాకూడదు అని విద్యావేత్తలు ప్రశ్నించారు. విద్యారంగపు భవిష్యత్తుపై దృష్టిసారిస్తూ క్యు ఐ టుడే పేరిట సదస్సును గచ్చిబౌలిలోని ఒకహోటల్‌లో క్యుఐ సంస్థ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్, ఎస్‌వీకేఎం స్కూల్, కెనరీ ది స్కూల్, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్, రేడియంట్ తపోవన్ స్కూల్, పియర్సన్ స్కూల్, కొంపల్లి, గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సహా 50కి పైగా పాఠశాలల నుంచి డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 'వ్యక్తిగతీకరించిన అభ్యాసం యొక్క భవిష్యత్తు: సాంకేతికత, తరగతి గదులను ఎలా మారుస్తోంది' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చలో ఎస్‌వీకేఎం స్కూల్ నుంచి సీనియర్ ప్రిన్సిపాల్ ఎబినేజర్, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్, డైరెక్టర్, డాక్టర్ స్నేహ నల్ల, విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్, సీనియర్ ప్రిన్సిపాల్, అరుణకుమారి, కెనరీ ది స్కూల్, ప్రిన్సిపాల్, డాక్టర్ ఇమ్మడి నవీన్ కుమార్, శివగంగ గ్రూప్ డైరెక్టర్, తోట నివేదిత యాదవ్ పాల్గొన్నారు. వ్యక్తిగత అభ్యాసం ఆవశ్యకత గురించి ఎబినేజర్ మాట్లాడుతూ, మన ఆలోచనలు కూడాకస్టమైజ్డ్ అవుతున్న వేళ, విద్య ఎందుకు కాకూడదు అని ప్రశ్నించారు. ఇప్పుడు దీనిని అలా కార్ట్ అభ్యాసంగా చెబుతున్నా మంటూ, దీనినే ఎంవైఓఎస్ (మేక్ యువర్ ఓన్ సబ్ వే మోడల్) గా కూడా చెబుతున్నామన్నారు. అభ్యాసం అనేది కాగ్నిషన్, రిసెప్షన్, రిటెన్షన్ చుట్టూ తిరుగుతుందన్నారు. ఇప్పుడు అడాప్టివ్ లెర్నింగ్ పట్ల మక్కువ పెరుగుతుందని వెల్లడించారు. ఆ తర్వాత స్నేహ మాట్లాడుతూ, సాంకేతికత మాత్రమే కాకుండా, విద్యార్థులు పోటీ పరీక్షలలో ఎంత మేరకు పోటీ పడగలరనే దానిని విశ్లేషించటం కూడా ముఖ్యమేనన్నారు. పాఠశాల విద్యలో ఇప్పుడు సాంకేతికత అవసరం చాలా ఎక్కువగా ఉందని అరుణ చెబుతూ పిల్లల్ని లీనం చేయటంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందన్నారు. నివేదిత మాట్లాడుతూ, తాము తమ పాఠశాలలో గోల్డెన్ ట్రయాంగిల్‌ను అనుసరిస్తున్నామన్నారు. దీనిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు కీలకంగా ఉంటారన్నారు. ఇప్పుడు ఐదు నెలల పిల్లలకు కూడా ఫోన్ గురించి తెలుసు. వాళ్లు చాలా అడ్వాన్స్‌గా వుంటున్నారు. టీచర్లు కూడా ఆ స్థాయిలో సాంకేతికత గురించి అవగాహన కల్పించుకోవాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు ముగ్గురూ కలిసి పనిచేస్తేనే చక్కటి ఫలితాలను చూడగలమన్నారు. క్యు ఐ గురించి సంస్థ హెడ్ ఆఫ్ ప్రొడక్ట్ అండ్ బిజినెస్ ఆపరేషన్స్ అనురాగ్ చంద్ర మాట్లాడారు. థామ్సన్ డిజిటల్ క్యుఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ వినయ్ సింగ్ మాట్లాడుతూ, తమ పరిజ్ఞానం పంచుకోవడం, సహకారాన్ని పెంపొందించుకోవడానికి క్యుఐ ఒక అద్భుత వేదికగా నిలిచిందన్నారు.

ఏఐ కన్నా ఐఐనే మిన్న

- మనూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్


జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో మనూ వీసీ ఐనుల్ హసన్, జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి, హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్, సదస్సు సమన్వయకర్తలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధస్సు (ఏఐ) కన్నా వ్యక్తిగత మేధస్సు (ఐఐ)నే శక్తివంతమైనదని మౌలానా అజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) వైస్ చాన్సలర్ సయ్యద్ ఐనుల్ హసన్ అన్నారు. 'ఎన్ఈపీ 2020 తర్వాత ఎడ్యుకేషన్ టెక్నాలజీలో ట్రెండ్స్ అండ్ ఇన్‌సైట్స్' అంశంపై హెచ్‌సీయూలో నిర్వహించిన జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ హసన్ మాట్లాడుతూ.. అయితే, అందుబాటులో ఉన్న కృత్రిమ మేధస్సు (ఏఐ)ను సాధికార పద్ధతిలో బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని యువతకు సూచించారు. నైతిక విలువల ఆధారిత విద్యతోనే భారతీయ విద్యావ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యావేత్తలు బోధనా పద్ధతులను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యూఢిల్లీలోని ఇనిస్టిట్యూట్ ఫర్ ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్‌మెంట్ స్టడీస్ ఆచార్యుడు సుధాకర్ మాట్లాడుతూ.. మానవ ఆలోచనలను శక్తివంతంచేయడంలో సాంకేతికత ప్రాముఖ్యత ఎనలేనిదన్నారు. బోధన, అభ్యాస పద్ధతుల్లో అధ్యాపకులు సాంకేతిక ఉపకరణాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ విభాగాధిపతి మధుసూదన్, సదస్సు కో ఆర్డినేటర్ రావుల కృష్ణయ్య, ఎంఎంటీటీసీ డైరెక్టర్ ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్,ఫిబ్రవరి12(ఆంధ్రజ్యోతి): ఫ్రెండ్స్‌కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం 3నుంచిసాయంత్రం 4గంటల వరకు ఫ్రెండ్స్‌కాలనీ, శిల్పాఎన్‌క్లేవ్, అర్జున్‌రెడ్డికాలనీ, వెస్ట్‌మెట్రో అపార్ట్‌మెంట్స్‌లో విద్యుత్ సరఫరా ఉండదు. భిక్షపతివిద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు భిక్షపతి ఎన్‌క్లేవ్, జవహర్‌కాలనీ రోడ్ 4,5,6, కైలాష్‌నగర్, శ్రీదేవిథియేటర్, ఎస్‌విఎస్ ఎన్‌క్లేవ్ లిమిటెడ్‌లో విద్యుత్ సరఫరా ఉండదు.

మదీనగూడలో...

మదీనగూడ విద్యుత్‌ఫీడర్ పరిధిలో ఉదయం 11నుంచి 2గంటల వరకు మదీనగూడ, కృషినగర్, ఎంఎనగర్, స్టాలిన్‌నగర్, ప్రశాంత్‌నగర్, విడియాకాలనీ, మియాపూర్ మెయిన్‌రోడ్, ఎఫ్‌సీఐ కాలనీ, లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్స్, సత్యకల్యాణ్ అపార్ట్‌మెంట్స్, ఎస్ఎంఆర్ మెట్రోపాలిస్, ఎస్ఆర్ ఎస్టేట్స్ అపార్ట్‌మెంట్స్, వడ్డెరబస్తీ, విజేత సూపర్‌మార్కెట్, టాకిటౌన్ టౌన్ మెయిన్‌రోడ్డులో విద్యుత్ సరఫరా ఉండదు.


ఫిరోజ్‌గూడ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి బాలానగర్ టీ జంక్షన్ వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

బాలానగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రధాన రహదారిపై ఫుట్‌పాత్‌లు ఆక్రమించి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గిస్తున్న వ్యాపార సముదాయాలను బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా బాలానగర్ ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఇసుక, కంకర వ్యాపారం, టిఫిన్ సెంటర్లు, ఇతర సామాగ్రిని ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్న పదికి పైగా వ్యాపార సముదాయాలను తొలగించామని తెలిపారు. మరోసారి ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూల్చివేతల్లో మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి మహేష్, ట్రాఫిక్ ఏఎస్ఐ హరినాథ్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాటర్ లీకేజీ, రోడ్డు పనులను పూర్తిచేయాలి : నార్నె

హైదర్‌నగర్, ఫిబ్రవరి12 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ప్రగతినగర్ మెయిన్ రోడ్డు వద్ద వాటర్ పైప్‌లీకేజీ వల్ల రోడ్డు గుంతలు పడి నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నదున హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. లీకేజీ, రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ప్రగతినగర్ మెయిన్‌రోడ్ ప్రసాద్ హాస్పిటల్ జంక్షన్ వద్ద వాటర్ పైపులైను లీకేజీ వల్ల రోడ్డు గుంతలు పడి నిత్యం ట్రాఫిక్ సమస్య వస్తుండటంతో అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. కాలనీ వాసులు కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, వారి కృషితో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామన్నారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డీజీఎం నాగప్రియ, ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వాటర్‌లైన్ మెన్ శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.


అధికారులు, కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి


మమత

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : స్కూటీని వెనకాల నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో యువతి మృతిచెందిన ఘటన కూకట్‌పల్లిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మూసాపేట్ జనతానగర్‌లో నివాసం ఉండే మమత (17) ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసేది. తన స్నేహితుడు నరేష్‌తో కలిసి స్కూటీపై ఈనెల 11న కూకట్‌పల్లి వైపు వెళ్తున్నారు. ఇదే క్రమంలో రాత్రి 11.20 గంటల సమయంలో మూసాపేట్ మెట్రోస్టేషన్ సమీపంలో ఓ గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. నరేష్‌కు స్వల్ప గాయాలు కాగా మమత తీవ్ర గాయాలపాలైంది. ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. వాహనాన్ని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మృతురాలి తల్లి ఎన్.కుమారి ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


పెద్దమ్మతల్లి ఆలయ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

హైదర్‌నగర్, ఫిబ్రవరి12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణపనుల్లో భాగంగా స్లాబ్ పనులను బుధవారం కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పూజలందుకుంటున్న పెద్దమ్మతల్లి అమ్మవారికి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కాలనీ వాసులందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రవి, శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, యాదగిరి, అగ్రవాసు, సంగమేష్, ముజీబ్, బషీర్, మజర్, వెంకటకృష్ణ, కె.నాగయ్యగౌడ్, ఆంజనేయచారి తదితరులు పాల్గొన్నారు.


కూచిపూడి నృత్యం చేస్తున్న కళాకారులు

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం ప్రారంభం

చందానగర్, ఫిబ్రవరి12(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ అన్నపూర్ణఎన్‌క్లేవ్ షిరిడీ సాయిబాబా ఆలయ 13 వార్షికోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలుచేశారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, కలశపూజ, విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి, సభ్యులు జైపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్, కరుణాకర్‌గౌడ్, అర్చకులు మురళీధర్‌శర్మ పాల్గొన్నారు.

పాస్టర్‌కు సన్మానం

చందానగర్, ఫిబ్రవరి12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీకి చెందిన డీజె.మోజెస్‌ను ఘనంగా సన్మానించారు. ఉత్తమ బోధనలు చేసినందుకు గాను ఉత్తమ పాస్టర్‌గా ఆయనను గుర్తించి బుధవారం మొహినాబాద్‌లో ఆయనను పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యల కోసం నిరంతరం పనిచేస్తూ, తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకొనేందుకు ముందుంటానని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలుకాలనీల సభ్యులు, ప్రజలు ఆయనను కలిసి, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇప్పించేవిధంగా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల నాయకులు పాల్గొన్నారు.




హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

స్వామివారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి

గాజులరామారం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం నల్ల గుట్ట శివాలయంలో 24వ మహా పడిపూజను శివస్వాములు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివయ్య, మల్లికార్జునస్వామి ఆశీస్సులు స్వాములపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల సోమేష్ యాదవ్, పెంటయ్య, యాదిలాల్, క్రిష్ణారెడ్డి, సురేష్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు

డంపింగ్ యార్డుగా ఫాక్స్‌సాగర్

కబ్జాచేసి అక్రమ పరిశ్రమలు, కెమికల్ గోదాంలు



పట్టపగలే పరిశ్రమల వ్యర్థాల డంపింగ్



కబ్జాచేసి నిర్మించిన కెమికల్ గోదాం

జీడిమెట్ల, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని ఫాక్స్‌సాగర్ నేడు కెమికల్ డంపింగ్ యార్డుగా మారిపోయింది. అధికారుల నిర్లక్ష్యంతో పట్టపగలే ఇక్కడ పరిశ్రమల వ్యర్థాలు డంపింగ్ చేస్తున్నా పట్టించుకునే దిక్కులేకుండా పోయింది. ఒక పద్ధతి ప్రకారం కబ్జా చేస్తూ, పాలకుల అండదండలతో విచ్చలవిడిగా అక్రమ కంపెనీలు, కెమికల్ గోదాంలు, పరిశ్రమలు ఫాక్స్‌సాగర్ చెరువులోనే కొనసాగిస్తున్నారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్ అధికారులు, న్యాక్ సిబ్బంది లక్షల రూపాయాలు లంచాలు తీసుకుంటూ కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ కొందరు దర్జాగా కెమికల్ డంపింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ప్రమాదకరమైన వ్యర్థ రసాయన జలాలు, పదార్థాలు తీసుకువచ్చి కలిపేస్తున్నారు. ప్రమాదకర వ్యర్థ రసాయన జలాలను ట్యాంకర్‌లలో తీసుకువచ్చి రాత్రి వేళ డంపింగ్ చేస్తున్నారు. కొన్ని కంపెనీలు డంపింగ్ చేసే వ్యక్తులతో బేరసారాలు కుదుర్చుకుని ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లకు పంపించకుండా డంపింగ్ చేసే వ్యక్తులకు అందిస్తున్నారు. అదేవిధంగా కొన్ని ఫార్మా పరిశ్రమలు పనికిరాని టాబ్లెట్‌లు, ముడి పదార్థాలను చెరువు ప్రాంతంలో డంపింగ్ చేస్తున్నాయి. మూగ జీవాలు వీటిని తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. స్ర్కాప్ దుకాణాల ముసుగులో వీరు సాగిస్తున్న అక్రమ దందాలను జీహెచ్ఎంసీ, పీసీబీ అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదేవిధంగా కొనసాగితే ఫాక్స్‌సాగర్ పూర్తి స్థాయిలో కెమికల్స్‌తో నిండిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని డంపింగ్ కేంద్రంగా మారుతున్న ఫాక్స్‌సాగర్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఫాక్స్‌సాగర్‌లో అక్రమంగా నడుస్తున్న ఓ పరిశ్రమ

హామీ ఇచ్చి వెళ్లారు..

జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇప్పటికి నాలుగుసార్లు పర్యటించి స్థానికులకు హామీ ఇచ్చారు. వచ్చిన ప్రతిసారి పరిశీలించి వెళ్లడం తప్ప వెలిసిన అక్రమ నిర్మాణాలను తొలగించడంలో పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కెమికల్ గోదాంలు, అక్రమ పరిశ్రమలు నిర్మించినా ఇక్కడ పనిస్తున్న లేక్ ప్రొటెక్షన్ సిబ్బంది లంచాలు తీసుకుని పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఫాక్స్‌సాగర్ నేడు కాలక్రమేణా డంపింగ్‌లు, అక్రమ నిర్మాణాలతో కనుమరుగయ్యే పరిస్థితి ఉంది.

చర్యలు తీసుకుంటాం

జీడిమెట్ల ఫాక్స్‌సాగర్‌లో అక్రమంగా వెలసిన కెమికల్ డంపింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకుంటాం. కెమికల్ వ్యర్థాలను ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లకు పంపించకుండా డంపింగ్ కేంద్రాలకు అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తాం. రాత్రి వేళ టాస్క్‌ఫోర్స్‌తో కెమికల్ డంపింగ్‌కు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం.

- పీసీబీ ఈఈ రాజేందర్

అక్రమ కట్టడాలకు అడ్డా.. మహాదేవపురం

- పట్టించుకోని అధికారులు

గాజులరామారం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్‌లో అక్రమ కట్టడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అడ్డుకోవాల్సిన మున్సిపల్, టౌన్‌ప్లానింగ్ అధికారులు యజమానులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో 60 నుంచి 70 గజాల్లో జీ+4లను నిర్మిస్తున్నారు. మహాదేవపురం చౌరస్తా నుంచి గాజులరామారానికి వచ్చే ప్రధాన రహదారిలో నాలుగు ఫ్లోర్‌లను నిర్మిస్తున్నా అవి అధికారుల కంటికి కనిపించడం లేదు. వాటిపై చర్యలు తీసుకోవడమూ లేదు. అలాగే రావినారాయణరెడ్డి నగర్ ఫేజ్-2కు వెళ్లే దారిలో పాత ఇంటిపై మూడు ఫ్లోర్లు, దాని పక్కనే మరో రెండు జీ+3లు నిర్మిస్తున్నా అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీనికి కారణం అధికారులకు లక్షల రూపాయలు ముట్టజెప్పినట్లు యజమానులు బాహాటంగానే చెబుతున్నారు. అంతస్తుకు ఒక ధర చొప్పున మాట్లాడుకొని ముడుపులు అందుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మహాదేవపురం కాలనీలో విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ కట్టడాలపై కథనాలు రావడంతో అధికారులు స్పందించి సుమారు నాలుగు నుంచి ఏడు వరకు భవనాలను గుర్తించి సీజ్ చేశారు. సీజ్ చేసినా యజమానులు నిర్మాణ పనులు కానిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఏ అధికారి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.



మహాదేవపురం రోడ్డులో అక్రమంగా నిర్మిస్తున్న భవనం

కేసులు నమోదు చేస్తాం



మహాదేవపురంలో అదనపు అంతస్తులపై ఫిర్యాదులు వస్తున్నాయి. యజమానులు నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలి. నిబంధనలు ఉల్లగించి, అదనపు అంతస్తులను నిర్మిస్తే నోటీసులు ఇచ్చి, కేసులను నమోదు చేసి, డిమాలిష్ చేస్తాం.

- డీసీ మల్లారెడ్డి, గాజులరామారం



చింతల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాఖను ప్రారంభిస్తున్న బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, పక్కన బ్యాంకు జోనల్ మేనేజర్ జీ.ఎస్.డీ.ప్రసాద్ తదితరులు

చింతల్‌లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నూతన శాఖ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి12 (ఆంధ్రజ్యోతి): చింతల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నూతన శాఖను హైదరాబాద్ జోనల్ మేనేజర్ జీఎస్.డీ.ప్రసాద్‌తో కలిసి బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.ఎస్.డీ. ప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారులకు అవసరమైన అన్నిరకాల బ్యాంకింగ్ సేవలు నూతనంగా ప్రారంభించిన శాఖలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. తెలంగాణలోని 33జిల్లాల్లో ఇప్పటివరకు మొత్తం 72శాఖలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చింతల్ బ్రాంచిమేనేజర్ మేడిశెట్టి ఉష, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.



మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సమస్యకు పరిష్కారం చూపుతా: పొంగులేటి

దుండిగల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్‌లోని ప్లాట్‌ల యజమానులు అనుమతుల కోసం వెళితే నిషేధిత జాబితాలో ఉందని అధికారులు చెపుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి తీసుకెళ్లారు. ఈ విషయంపై కొలన్ బుధవారం స్థానికులతో కలిసి మంత్రికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యకు పరిష్కారమార్గం చూపేవిధంగా కృషిచేస్తానని తెలిపారు.

పనుల ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ, ప్రత్యేక అభివృద్ధి నిధులతో పూర్తయిన పనుల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం సీడీపీ, ఎస్‌డీఎఫ్, దిశా, పీఎంఎం, పీఎం స్వనిధి, పీఎం విశ్వకర్మ పథకాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం కింద రుణాలు అందించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. త్వరలో దిశ సమావేశం ఏర్పాటు చేయనున్నందున పీఎం స్వనిధి, పీఎం విశ్వకర్మ, బ్యాంక్ లింకేజీ, హౌసింగ్ రుణాలపై కచ్చితమైన సమాచారంతో రావాలన్నారు. సమావేశంలో డీఆర్వో వెంకటాచారి, యూసీడీ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి, ఎల్‌డీఎం సుబ్రహ్మణ్యం, అధికారులు పవన్‌కుమార్, రోహిణి పాల్గొన్నారు.

వాల్వ్‌కు మరమ్మతులు చేపట్టాలి



వాల్వ్ నుంచి వృథాగా పోతున్న తాగునీరు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గోదావరి పైపు లైనులకు బిగించిన వాల్వ్ నుంచి తాగునీరు వృథాగా పోతోంది. కొంపల్లి పురపాలకసంఘం పరిధిలోని సర్వీస్‌రోడ్డు పక్కనే ఉన్న వాల్వ్ నుంచి నిత్యం తాగునీరు నేలపాలవుతోందని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. దీంతో అక్కడ రహదారి చెరువును తలపిస్తోంది. సంబంధిత అధికారులు వాల్వ్‌కు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



కేఎం.ప్రతాప్‌ను కలసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడి ఎన్నిక

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ల ఆర్యవైశ్యసంఘం నూతన అధ్యక్షునిగా విజయ్‌కుమార్ గుప్తను కార్యవర్గ సభ్యులు ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి డీసీసీ మాజీ అధ్యక్షులు కెఎం. ప్రతాప్‌గౌడ్‌ను కుత్బుల్లాపూర్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభురాజ్ గుప్త, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వీరేందర్, నారాయణప్రసాద్, కోశాధికారి క్రిష్ణకుమార్ గుప్త, గోపాలపురం మురళి గుప్త, శివశంకర్ గుప్త, సిద్దిరాములు, రాజయ్య, బద్రయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



మమత (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : స్కూటీని వెనకాల నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో యువతి మృతిచెందిన ఘటన కూకట్‌పల్లిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మూసాపేట్ జనతానగర్‌లో నివాసం ఉండే మమత (17) ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసేది.

తన స్నేహితుడు నరేష్‌తో కలిసి స్కూటీపై ఈనెల 11న కూకట్‌పల్లి వైపు వెళ్తున్నారు. ఇదే క్రమంలో రాత్రి 11.20 గంటల సమయంలో మూసాపేట్ మెట్రోస్టేషన్ సమీపంలో ఓ గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. నరేష్‌కు స్వల్ప గాయాలు కాగా మమత తీవ్ర గాయాలపాలైంది. ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. వాహనాన్ని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మృతురాలి తల్లి ఎస్.కుమారి ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురూ కలిసి పనిచేస్తేనే చక్కటి ఫలితాలు

- విద్యారంగ అభివృద్ధిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లే కీలకం
- క్యు ఐ టుడే కార్యక్రమంలో విద్యావేత్తలు



గచ్చిబౌలిలోని ఒకహోటల్‌లో క్యుఐ సంస్థ నిర్వహించిన సదస్సులో విద్యావేత్తలు

హైదరాబాద్ సిటీ , ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మనం ఇప్పుడు కస్టమైజ్డ్ ప్రపంచంలో బతుకుతున్నాం. మన మొబైల్స్ మాత్రమే కాదు ఆలోచనలు కూడా కస్టమైజ్డ్ అవుతున్న వేళ, విద్య మాత్రం ఎందుకు కాకూడదు అని విద్యావేత్తలు ప్రశ్నించారు. విద్యా రంగపు భవిష్యత్తుపై దృష్టిసారిస్తూ క్యు ఐ టుడే పేరిట సదస్సును గచ్చిబౌలిలోని ఒకహోటల్‌లో క్యుఐ సంస్థ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్, ఎస్‌వీకేఎం స్కూల్, కెనరీ ది స్కూల్, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్, రేడియంట్ తపోవన్ స్కూల్, పియర్సన్ స్కూల్, కొంపల్లి, గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సహా 50కి పైగా పాఠశాలల నుంచి డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 'వ్యక్తిగతీకరించిన అభ్యాసం యొక్క భవిష్యత్తు: సాంకేతికత, తరగతి గదులను ఎలా మారుస్తోంది' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చలో ఎస్‌వీకేఎం స్కూల్ నుంచి సీనియర్ ప్రిన్సిపాల్ ఎబినేజర్, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్, డైరెక్టర్, డాక్టర్ స్నేహ నల్ల, విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్, సీనియర్ ప్రిన్సిపాల్, అరుణకుమారి, కెనరీ ది స్కూల్, ప్రిన్సిపాల్, డాక్టర్ ఇమ్మడి నవీన్ కుమార్, శివగంగ గ్రూప్ డైరెక్టర్, తోట నివేదిత యాదవ్ పాల్గొన్నారు. వ్యక్తిగత అభ్యాసం ఆవశ్యకత గురించి ఎబినేజర్ మాట్లాడుతూ, మన ఆలోచనలు కూడాకస్టమైజ్డ్ అవుతున్న వేళ, విద్య ఎందుకు కాకూడదు అని ప్రశ్నించారు. ఇప్పుడు దీనిని అలా కార్ట్ అభ్యాసంగా చెబుతున్నామంటూ, దీనినే ఎంవైఓఎస్ (మేక్ యువర్ ఓన్ సబ్ వే మోడల్) గా కూడా చెబుతున్నామన్నారు. అభ్యాసం అనేది కాగ్నిషన్, రిసిప్షన్, రిటెన్షన్ చుట్టూ తిరుగుతుందన్నారు. ఇప్పుడు అడాప్టివ్ లెర్నింగ్ పట్ల మక్కువ పెరుగుతుందని వెల్లడించారు. ఆ తర్వాత స్నేహ మాట్లాడుతూ, సాంకేతికత మాత్రమే కాకుండా, విద్యార్థులు పోటీ పరీక్షలలో ఎంత మేరకు పోటీ పడగలరనే దానిని విశ్లేషించటం కూడా ముఖ్యమేనన్నారు. పాఠశాల విద్యలో ఇప్పుడు సాంకేతికత అవసరం చాలా ఎక్కువగా ఉందని అరుణ చెబుతూ పిల్లల్ని లీనం చేయటంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందన్నారు. నివేదిత మాట్లాడుతూ, తాము తమ పాఠశాలలో గోల్డెన్ ట్రయాంగిల్‌ను అనుసరిస్తున్నామన్నారు. దీనిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు కీలకంగా ఉంటారన్నారు. ఇప్పుడు ఐదు నెలల పిల్లలకు కూడా ఫోన్ గురించి తెలుసు. వాళ్లు చాలా అడ్వాన్స్‌గా వుంటున్నారు. టీచర్లు కూడా ఆ స్థాయిలో సాంకేతికత గురించి అవగాహన కల్పించుకోవాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు ముగ్గురూ కలిసి పనిచేస్తేనే చక్కటి ఫలితాలను చూడగలమన్నారు. క్యు ఐ గురించి సంస్థ హెడ్ ఆఫ్ ప్రొడక్ట్ అండ్ బిజినెస్ ఆపరేషన్స్ అనురాగ్ చంద్ర మాట్లాడారు. థామ్సన్ డిజిటల్ క్యుఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ వినయ్ సింగ్ మాట్లాడుతూ, తమ పరిజ్ఞానం పంచుకోవడం, సహకారాన్ని పెంపొందించుకోవడానికి క్యుఐ ఒక అద్భుత వేదికగా నిలిచిందన్నారు.

ప్రేక్షకులను నవ్వించేందుకే అలా మాట్లాడా

- ఎవరినీ ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు
- సోషల్ మీడియా వేధింపులపై నటుడు పృథ్వీరాజ్ ఆగ్రహం
- సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు

హిమాయత్ నగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో తనను, తన కుటుంబ సభ్యులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సినీ నటుడు పృథ్వీరాజ్ బుధవారం సైబర్ క్రైం కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఓ నటుడిగా సినిమా ఫంక్షన్ వేదికపై చేసిన వ్యాఖ్యలతో తనను వైసీపీ సోషల్ మీడియా టార్గెట్ చేసిందన్నారు. ప్రేక్షకులను నవ్వించడానికే అలా మాట్లాడాను తప్ప ఎవరినీ ఉద్దేశించి ఆ వాఖ్యలు చేయలేదన్నారు. వైసీపీకి చెందిన అనిల్ సోషల్ మీడియాలో తనపై అసభ్యకరంగా పోస్టులు పెట్టి వేధించడమే కాకుండా ఇతరులతో కూడా అసభ్యకరమైన పోస్టింగులు పెట్టిస్తున్నాడని, ఫోన్‌లో తిట్టిస్తున్నాడని పృథ్వీరాజ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో తన ఫోన్ నంబర్ పెట్టి వేధింపులకు గురిచేశారని, రోజుకు 1800 కాల్స్ వరకు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేధింపులు తాళలేక తాను ఆస్పత్రి పాలయ్యానని, ఇక ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. లైలా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చినవారిని నవ్వించడానికి సినిమా డైలాగ్ చెప్పానని, అది తప్పు అన్నట్లుగా తనను, తన కుటుంబ సభ్యులను టార్గెట్ చేసి నీచమైన పదజాలంతో సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారంపై త్వరలో ఏపీ హోంమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తానన్నారు. తనను వేధించిన వారిపై రూ.కోటి పరువు నష్టం దావా వేస్తానని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల పృథ్వీరాజ్ లైలా సినిమా ఈవెంట్‌లో మాట్లాడుతూ కొన్ని వ్యాఖ్యలు చేశారు.

అయితే తమ పార్టీ గురించి, అధినేత జగన్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశాడంటూ వైసీపీ అభిమానులు పృథ్వీని వేధింపులకు గురిచేస్తున్నారు. నిజానికి పృథ్వీ నివాసం గచ్చిబౌలి, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉంది. అక్కడే ఫిర్యాదు చేయాలని మొదట నగర సైబర్ క్రైం అధికారులు ఆయనకి సూచించారు. అయితే తన ఆరోగ్యం ఇంకా కుదుటపడలేదని, ఫిర్యాదు ఇక్కడే తీసుకోవాలని కోరడంతో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు.

మామా అంటూ మద్యం తాగించి నిలువు దోపిడీ

సైదాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని యువకుడు రోడ్డుపై నిల్చున్న ఓ వ్యక్తిని మామ అంటూ పిలిచి, తన బర్త్‌డే పార్టీ అని వైన్స్ షాపుకు తీసుకుని వెళ్లి మద్యం తాగించి నిలువుదోపిడీ చేసిన ఘటనపై సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సైదాబాద్ ఎల్‌సీహెచ్ కాలనీలో నివాసముండే తిరతోపు గోవర్ధనాచారి(49) ప్రైవేటు ఉద్యోగి. సోమవారం సాయంత్రం బైక్ రిపేర్ కోసం చంపాపేట భారత్ గార్డెన్స్ ముందు ఉన్న మెకానిక్ షాపుకు వచ్చాడు. ఆ సమయంలో మెకానిక్ బిజీగా ఉండి, కొద్దిసేపు ఆగమని చెప్పాడు. ఆ సమయంలో ఓ గుర్తు తెలియని యువకుడు మామ అంటూ అతడి దగ్గరికి వచ్చాడు. దాంతో అతడిని చుట్టాలబ్బాయిగా భావించాడు. ఈరోజు తన బర్త్‌డే ఉందని పార్టీ ఇస్తానని చెప్పి అతడిని బైక్‌పై కూర్చోబెట్టుకుని కర్మన్‌ఘాట్‌లోని వైన్స్ వద్దకు వెళ్లి కూర్చోని మద్యం సేవించారు. తనకు బర్త్‌డేకు గిఫ్ట్ ఇవ్వాలని గోవర్ధనాచారితో గొడవపడి కొట్టి ఫోన్, అర తులం చేతి ఉంగరం బలవంతంగా గుంజుకుని వెళ్లిపోయాడు. లేవలేని స్థితిలో ఉన్న చారి ఆ రాత్రి అక్కడే పడుకున్నాడు. ఉదయం సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు గాయాలతో ఉన్న చారిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. బాధితుడు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్పత్రిలో మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ మహిళ మెడలో బంగారు గొలుసు చోరీకి గురైంది. బుధవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు... వాణినగర్‌కు చెందిన ఉష(35) ఈనెల 10న మల్కాజిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్యం బాగోలేక చికిత్స కోసం ఆస్పత్రిలో చేరింది. రాత్రి నిద్రలో ఉన్న సమయంలో ఆమె మెడలోని తులం బంగారు గొలుసు చోరీకి గురైంది. మంగళవారం ఉదయం నిద్రలేచి చూసే సరికి మెడలో గొలుసు కన్పించలేదు. ఆస్పత్రి ఆవరణలో వెదికినా ఆచూకీ లభించలేదు. ఉష సోదరుడు సందీప్ ఫిర్యాదు మేరకు మల్కాజిగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆస్పత్రిలోని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తుచేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

డ్రగ్స్ విక్రయదారుల అరెస్ట్



నిందితులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రాజస్థాన్ నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 32 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, రెండు స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాజస్థాన్, కర్థా గ్రామానికి చెందిన రాకేష్‌కుమార్ బిస్నోయి(20) భాగ్యలక్ష్మీకాలనీలో, సురేష్‌కుమార్ బిస్నోయి(24) భాగ్యలక్ష్మీనగర్‌లో నివాసముంటున్నారు. నిషేధిత డ్రగ్స్ తీసుకువెళ్తుండగా పోలీసులు కట్టమైసమ్మ ఆలయం వద్ద అదుపులోకి తీసుకున్నారు.